ప్రజాజ్యోతి
బుధవారం
22 ఏప్రిల్ 2026
09 పేజీలు
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి


# కాంగ్రెస్ పై ప్రజల విశ్వాసం మరింత బాధ్యత పెంచింది

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**మంథని, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ పార్టీపై ప్రజలు చూపిస్తున్న విశ్వాసం తమకు మరింత బాధ్యతను పెంచిందనిరాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం నస్తురుపల్లి గ్రామంలో నిర్వహించిన రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమానికి భారీగా హాజరై, విజయవంతం చేసిన శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల,

2

## ఉపాధి హామీ పనులపై అదనపు కలెక్టర్ సమీక్ష



**కథలాపూర్, ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని జగిత్యాల అదనపు కలెక్టర్ రాజగౌడ్ సంబంధింత అధికారులకు సూచించారు.

2



# రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

రైతులు వాణిజ్య పంటలను సాగు చేయాలి.

రైతులను ఆయిల్ ఫామ్ సాగు వైపు ప్రోత్సాహం అందించాలి.

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

**కొనరావుపేట, ఏప్రిల్.21(ప్రజాజ్యోతి)**

రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. మంగళవారం కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ముఖ్య అతిథిగా హాజరై వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.. అనంతరం కోనరావుపేట మండల కేంద్రంలో జరిగిన ఎల్లమ్మ సిద్ధోగంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

2

## ఐ ఐ టి జె ఈ ఈ మెయిన్స్ ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థులకు ర్యాంకుల పంట



**కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి )**

ఐ ఐ టి జె ఈ ఈ మెయిన్స్ ఫలితాల్లో అల్ఫోర్స్ ఐఐటీ అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి ర్యాంకుల పంట పండించారు. ఎం. శ్రీపార్టీష్ 29వ ర్యాంకుతో అత్యుత్తమ స్థానం సాధించగా, సి.హెచ్. లక్ష్మీహాసిని 116వ ర్యాంకు, సి.హెచ్. పూర్ణచంద్ 138వ ర్యాంకు, ఎస్. వర్షిని రెడ్డి 211వ ర్యాంకు, ఎన్. రత్నప్రకాశ్ 239వ ర్యాంకు, పి. అక్షయ 250వ ర్యాంకు, ఎ. కీర్తన 274వ ర్యాంకు సాధించారు.

2

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరించాలి

కేంద్రాల్లో టోల్ ఫ్రీ నంబర్లు ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలి.. కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఏప్రిల్ -21 (ప్రజాజ్యోతి)**

రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలుపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు,

2

# మద్యం వ్యసనం తెచ్చిన విషాదం

5

తండ్రిని ఇటుకతో కొట్టి చంపిన కుమారుడు

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి;**

మద్యానికి బానిసై కుటుంబాన్ని వేధిస్తున్న తండ్రి ప్రాణాలు చివరకు తన కుమారుడి చేతుల్లోనే ముగిశాయి. డబ్బుల కోసం తరచూ వేధింపులకు గురిచేస్తున్న తండ్రిపై ఆగ్రహానికి లోనైన కుమారుడు

## కాంగ్రెస్ పై ప్రజల విశ్వాసం మరింత బాధ్యత పెంచింది

(మొదటి పేజీ తరువాయి)

ఇతర జిల్లాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మంథని నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, మహిళా సోదరీమణులు, యూత్ కాంగ్రెస్ సోదరులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా అధికారులకు, సిబ్బందికి, పోలీస్ శాఖ సిబ్బందికి, డి ఎస్ బి వాలంటీర్స్ కు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు మంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వారి సమన్వయం, క్రమశిక్షణ వల్ల కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యిందని అభినందించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరి పాత్ర అభినందనీయమని మంత్రి అన్నారు. ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## ఉపాధి హామీ పనులపై అదనపు కలెక్టర్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)



మండల కేంద్రంలోని శ్రీశక్తి కార్యాలయంలో మంగళవారం ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజగౌడ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాజగౌడ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో ప్రతి గ్రామంలో లేబర్ టర్న్ అవుట్ ను కనీసం 150కి పెంచాలని సూచించారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామంలో త్రాగునీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు గృహప్రవేశాలు నిర్వహించాలని గ్రామాల్లో శానిటేషన్ పనులను రోజువారీగా పర్యవేక్షిస్తూ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

### ఐ ఐ టి జె ఈ ఈ మెయిన్స్ ఫలితాల్లో అల్ఫోర్స్

## విద్యార్థులకు ర్యాంకుల పంట

(మొదటి పేజీ తరువాయి)




అలాగే యు. సిద్దీశ్వర్ (459), కె. ధనుష్ (556), కె. నచికేత్ (593), బి. లిఖిత్సాయి (737), యమ్. వశిష్ట (884), కె. ప్రజ్ఞాన్ (991), రెడ్డి శ్రీకర్ (1000) ర్యాంకులు సాధించి సంస్థకు మరింత కీర్తి తెచ్చారు.మొత్తంగా 1000 లోపు 14 ర్యాంకులు, 2000 లోపు 18 ర్యాంకులు, 5000 లోపు 35 ర్యాంకులు సాధించడం విశేషం. అదేవిధంగా 450 మంది విద్యార్థులు ఐ ఐ టి అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత సాధించారు.రాబోయే ఐ ఐ టి అడ్వాన్స్డ్ పరీక్షకు ఎంపికైన విద్యార్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ద్వారా ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు . పటిష్ట ప్రణాళిక, నాణ్యమైన బోధన, నిరంతర పర్యవేక్షణతో పాటు విద్యార్థుల కృషి ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి తెలిపారు.ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.అలాగే ఈ విజయానికి సహకరించిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే ఐ ఐ టి అడ్వాన్స్డ్ పరీక్షలో కూడా అల్ఫోర్స్ విద్యార్థులు మరింత మెరుగైన ఫలితాలు సాధించి ప్రతిష్టాత్మక ఐఐటీ సంస్థల్లో సీట్లు సాధిస్తారని నరేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా వారు రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధరగా గ్రేడ్ఏ రకానికి రూ.2389 చెల్లిస్తూ కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పెద్దపీట వేస్తూ నాణ్యమైన విద్యుత్, ఎరువులు, మెరుగైన విత్తనాలను అందిస్తున్నారని పేర్కొన్నారు.అదేవిధంగా రైతులకు ఒకేసారి రుణమాఫీ అమలు చేసినట్లు తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులకు రూ.500 బోనస్ ఇస్తున్నామని వెల్లడించారు.

పంటపొలాలు ఎండిపోకుండా ఉండేందుకు ఎల్లంపల్లి నీటిని మూడు సార్లు విడుదల చేసినట్లు చెప్పారు.రైతులు దళారులను నమ్మి



మోసపోవద్దని, వారు పండించిన పంటలను చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. అవసరమైతే జిల్లా కేంద్రంలోని గోదాములను వినియోగిస్తామని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మిల్లర్లు కూడా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.ఇక రైతును రాజుగా చేయాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేశారు.

రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని అన్నారు.. మన ప్రాంతంలోనీ రైతులకు సిద్దిపేట నర్మెట్ట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని సూచించారు..రైతులు వాణిజ్య పంటల వైపు మల్లాలన్నారు..0ఆయిల్ ఫామ్ సాగు చేయడం వలన రైతులకు కోతుల బెడద అకాల వర్షాల వడగళ్ల బెడద ఉండదని తెలిపారు..రైతులో మారుతున్న కాలానికి అనుగుణంగా పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, డీఎస్ఓ బుచ్చిబాబు , డీఎం నరసింహారెడ్డి,తహసిల్దర్ వరలక్ష్మి,సర్పంచులు మిర్యాల్ కార్ బాలాజీ, బోయిని దేవరాజ్ ,మండల అధ్యక్షులు పాషా,డైరెక్టర్లు వెంగలి వెంకన్న,బాశెట్టి నాగరాజు,అప్పల నాగభూషణం, మల్లారెడ్డి, మాజీ జడ్పిటిసి బండ నరసయ్య యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ సింగిల్ విండో మాజీ డైరెక్టర్ ఇప్ప రాములు,నాయకులు నందు గౌడ్ ,బాలరాజు ,రైతులు పాల్గొన్నారు.



## ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డికి ఘన సన్మానం,

**ఎండపల్లి, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి :**మండలంలోని గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి నేతృత్వంలో అభివృద్ధి పథంలో నడిపిస్తు దాతల సహకారంతో పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డికి రాష్ట్ర విద్యాశాఖ సంచాలకుల నుండి ప్రశంసా పత్రం,సన్మానం స్వీకరించిన సందర్భంగా, మంగళవారం రోజున ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి అలాగే ఉపాధ్యాయులను గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు యువత, పాల్గొన్నారు,

## మేడిపల్లి మండల కేంద్రంలో హిందూ సమ్మేళన సమితి బైక్ ర్యాలీ



**మేడిపల్లి ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి:**మేడిపల్లి మండల కేంద్రంలో హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. హిందూ ఐక్యత, ధర్మ పరిరక్షణ లక్ష్యంగా నిర్వహించిన ఈ ర్యాలీలో సమితి నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ర్యాలీ మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా సాగుతూ ప్రజల్లో అవగాహన కల్పించింది. ఈ సందర్భంగా హిందూ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు సంబంధించిన నినాదాలతో వాతావరణం ఉత్సాహంగా మారింది.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సమితి నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరించాలి

(మొదటి పేజీ తరువాయి)

మేనేజర్ నరసింహ, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లాలోని ఆయా మండలాల తహసీల్దార్లు, ఏపీఎంలు, పీఏసీఎస్ సెక్రటరీలు, జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ మంగళవారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. అధికారులు తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్ని కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు ఇతర వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. కేటాయించిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల వద్ద రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, అధికారుల ఫోన్ నంబర్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. ధాన్యం ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు.

***టోల్ ఫ్రీ నంబర్ ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలి***

జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కొనుగోలు కేంద్రం వద్ద టోల్ ఫ్రీ నెం.1800 4250 0333/ 1967 & జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 6303928692 బ్యానర్ బోర్డులో తప్పనిసరిగా ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

## బైక్ అదుపు తప్పి యువకుడు మృతి



**గొల్లపెల్లి ఏప్రిల్ 21 ప్రజాజ్యోతి** :సోమవారం రోజున జగిత్యాల జిల్లా మల్యాల మండలం బల్వంతపూర్ గ్రామానికి చెందిన శ్రీ చరణ్ వయసు 15 సంవత్సరాలు ఆతడు ఎలక్ట్రిక్ స్కూటీపై పెగడపల్లి నుండి బయలుదేరి వస్తుండగా దట్నూర్ గ్రామ శివారు మూలమలుపు వద్ద తన వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న ఎలక్ట్రిక్ పోలుకు ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యి సంఘటనా స్థలంలోనే మరణించాడుమంగళవారం ఈ ఘటనపై మృతుడి తండ్రి చిర్ర భూమేష్ వయసు 32 సంవత్సరాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు

# శ్రీ ఆది శంకరాచార్య జయంతి



**వేములవాడ,ఏప్రిల్,21:ప్రజాజ్యోతి.** భారతీయధర్మంమీదదాడిజరిగిన ప్రతిసారీ, ధర్మం తన వైభవాన్ని మర్చిపోయిన ప్రతిసారీ పరమాత్ముడు అనేకమంది మహాపురుషులనుప్రేరేపణచేసి,కొన్నిసందర్భాల్లో స్వయంగా తానే అవతరించి, ధర్మాన్ని కాపాడుతూ వస్తున్నాడు.సనాతన ధర్మాన్ని ఉద్ధరించడానికి సరిగ్గా 2524 సంవత్సరాల క్రితం, 509 BCE లో వైశాఖ శుద్ధ పంచమి రోజున కర్కాటక లగ్నమందుశివుడిజన్మనక్షత్రమైన ఆరుద్రలోసూర్యుడు,శని,గురుడు, కుజుడుఉచ్ఛస్థితిలోఉండగా దక్షిణ భారతదేశంలోని నేటి కేరళ రాష్ట్రంలో పూర్ణా నది ఒడ్డున ఉన్నకాలడి అనే గ్రామములో కృష్ణ యజుర్వేద శాఖకు చెందిన నంబుతిరి అనే బ్రాహ్మణ వంశం లోని ఆర్యాంబ,శివగురువుపుణ్య దంపతులకు బిడ్డగా, వేద ప్రమాణాన్ని నిలబెట్టడానికి, ధర్మ పునః ప్రతిష్ట చేయడానికి పరమశివుడి అంశతో శ్రీ జగద్గురు ఆది శంకర చార్యులు అవతరించారు. శంకరులు ఎనిమిది సంవత్సరాల వయస్సులోనేసన్యాసంస్వీకరించి "చతుర్వేదాలను, పన్నెండు సంవత్సరాల వయస్సులో ప్రస్థానత్రయాదిభాష్యాలనురచించారు. వేదవేదాంతలను, తత్వశాస్త్రాన్ని శాస్త్రాలనుకంఠస్థం చేసారు. ఆ సమయంలో భారత దేశంలో బౌద్ధ, జైన మతాలు, నా స్తిక వాదం విపరీతంగాప్రబలాయి.అలాంటి సమయంలో శంకరాచార్యులు జనులందరికీ సనాతన ధర్మ వైశి ష్ట్యాన్ని,స్వధర్మాచరణను ప్రబో ధిస్తూ అవైదిక మతాలను ఖండి స్తూవారిని ఓడించి, వైదిక ధర్మం లోకి వారిని తీసుకువచ్చారు.

ప్రస్థాన త్రయంగా చెప్పబడే భగవద్గీత ,బ్రహ్మసూత్రాలు ,కర్మసిద్ధాంతాలకు బాష్యం రాశారు

- దక్షిణ భారతదేశం శృంగేరీలో శారదపీఠం,*
- ఇది దక్షిణామ్నాయ మఠమని, శారదాపీఠమనీపిలువబడుతుంది. కర్ణాటక రాష్ట్రములోని శృంగేర (శృంగ లేక ఋష్యశృంగ)లో ఈ మఠము స్థాపించబడింది.
- ఉత్తరమున ఉత్తరా ఖండ్ లోజ్యోతిర్‌మఠం,
- ఉత్తరామ్నాయమనీ, బదరికా శ్రమమనీ కూడా అంటారు. ఈ పీఠ క్షేత్రం బదరికాశ్రమం, పీఠ దేవత నారాయణుడు.
- . తూర్పున పురీలో గోవర్ధన పీఠం,
- పూర్వామ్నాయ మఠము అని అంటారు. ఇది దేశానికి తూర్పున గలపూరీపట్టణంలో స్థాపించబడింది.
- 4. పశ్చిమాన ద్వారకలో ద్వారకా పీఠం స్థాపించారు.*

మఠము శంకరులచే, దేశానికి పశ్చిమంగా, మొదటగా స్థాపించ బడింది. దీనిని కాళికామఠమనీ, సిద్ధేశ్వరమఠమనీ,పశ్చిమామ్నాయ మఠమనీ అంటారు.

- (కంచికామకోటి పీఠము).*

సాక్షాత్తూ శంకరాచార్యుడు అద్వైత మత పరిరక్షణ కోసం దేశం నాలుగుదిక్కులాఏర్పరచిన నాలుగు మఠాలు పైవి. ఇవి కా కుండా, శంకరుడు విదేహ ముక్తి పొందిన కంచి మఠంఅయిదవది.



## వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ మరియు రాచర్ల తిమ్మాపూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. బొప్పాపూర్ మార్కెట్ యార్డులో సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ ప్రారంభించారు .తిమ్మాపూర్ కోఆపరేటివ్ సొసైటీ లో గ్రామ సర్పంచులు వ్యవసాయ పర్పస్ సహకార సంఘం అధికారులు మార్కెట్ కమిటీ చైర్మన్ సహారా బేగం మార్కెట్ కమిటీ సభ్యులు గ్ వివిధ గ్రామాల సర్పంచులు అందే సుభాష గీతాంజలి రాజేందర్ గిరిధర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి నరసయ్య లక్ష్మారెడ్డి తాసిల్దార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పేద ఆడబిడ్డ పెళ్లికి అండగా ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్

**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి;**పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామానికి చెందిన పేద కుటుంబానికి చెందిన ఆడబిడ్డ వివాహానికి ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది.పొన్నవేణి వినోద్ - సదయ్య యాదవ్ దంపతుల కుమార్తె పావని వివాహం సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ బియ్యం మరియు పెళ్లి కూతురు పావనికి పెళ్లి చీరను అందజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కారే శారద శ్రీనివాస్, ఎంచర్ల అంజయ్య, దాడి రమేష్, కొయ్యడ కళ్యాణ్, కేసవేణి హరీష్, అప్పల హరీష్, కారే నరేష్, చెగొండ శ్రావణ్, నెల్లి సందీప్, గుండా సిద్ధార్థ పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**వేములవాడ,ఏప్రిల్,21:ప్రజాజ్యోతి.**వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం మద్దతు ధర అందిస్తూ కొనుగోలు చేస్తున్నదని తెలిపారు. గ్రేడ్ఏ రకానికి రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 ధర నిర్ణయించి కొనుగోలు చేస్తున్నామని చెప్పారు.లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, రాకేష్, స్వామి, కర్ణాకర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**గంభీరావుపేట ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):**గంభీరావుపేట మండలంలో గోరంటాల, నాగంపేట, ముస్తఫా నగర్, నర్మల , కొత్తపల్లి, గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను మంగళవారం రోజున మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, తాసిల్దార్ మారుతి రెడ్డి, సర్పంచులు మద్దుల రాజిరెడ్డి, బండ సుకన్య, ఎర్రం లతిక, అర్చన, నాగపురి బాలరాజ్ గౌడ్, కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా రైతుల సౌకర్యం కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మరియు ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని,కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేసవి నేపథ్యంలో రైతుల కోసం టెంట్లు, నీటి వసతి, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో ఏపిఎం జయసుధ, మండల వ్యవసాయ అధికారి ఎండి సలావుద్దీన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో చందుపట్ల రాజిరెడ్డి ,రాష్ట్ర బీసీ అధికారి ప్రతినిధి పర్ష హనుమాన్లు, కొమిరిశెట్టి తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజం, కొమిరిశెట్టి లక్ష్మణ్, ఎర్ర మంజిరెడ్డి, మేడ భాస్కర్ , గుర్రం రాజు గౌడ్ ,నాయకులు అంజాగౌడ్, రైతుల తోపాటు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణి

### మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్



**మంథని, ఏప్రిల్ 21 (ప్రజా-జ్యోతి):** వేసవి కాలంలో ప్రజలకు ఉపశమనం కలిగించేదు కోసం ఉచిత మజ్జిగ పంపిణి కార్యక్రమం చేపట్టినట్లు మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ తెలిపారు. మంథని పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద వేసవి కాలం దృష్టిలో ఉంచుకోని మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రహదారులపై వెళ్లే ప్రయాణికులు, కార్మికులు, వృద్ధులకు, ప్రజలకు ఉచితంగా మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక వర్గ సభ్యులు మద్దికట్ల స్రవంతి, ఎల్లెంకి వంశీ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు సుధాకర్ శర్మ బి ఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా



**గంభీరావుపేట ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి);**గంభీరావుపేట మండల కేంద్రంలో చెందిన సంకపల్లి సుమలత సుధాకర్ శర్మ మంగళవారం రోజున టిఆర్ఎస్ పార్టీకి సభ్యత్వానికి రాజీనామా చేశారు. వారు మాట్లాడుతూ,మేము పార్టీకోసం టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి దాదాపు 25 సంవత్సరాలు పార్టీ అభి. ఆర్థికంగా, శారీరకంగామానసికంగా చాలా నష్టపోయాము.బ్రాహ్మణ కులానికి చెందిన మేముఎన్నోసాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని, చాలా బాధలు పడ్డామ. కాని బిఆర్ఎస్ పార్టీనుంచి ఎటువంటి సహాయం) సుఅందక పోవటం మమ్మల్ని చాలా మనోవేదనకు గురిచేసింది అని అందుకే పార్టీలో ఉండలేక పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశామని తెలిపారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం




**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)** నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం.... ప్రతి సంవత్సరం మనభూమి మన బాధ్యత "ప్రపంచ ఎర్త్ డే "సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు పిలుపు.... ప్రతి సంవత్సరం ఏప్రిల్ 22న ప్రపంచవ్యాప్తంగా "ఎర్త్ డే" ను ఘనంగా నిర్వహిస్తున్నారు ."మనభూమి మన బాధ్యత" అనే నినాదంతో ఈ దినోత్సవం పర్యావరణ పరిరక్షణకై ప్రజల్లో చైతన్యం కల్పిస్తుంది. చెట్లు నాటడం, ప్లాస్టిక్ వినియోగ తగ్గింపు. నీటి సంరక్షణ శుభ్రత కార్యక్రమాలు వంటి చర్యల ద్వారా ప్రతి ప్రకృతి రక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అధికారులు పిలుపునిచ్చారు .గ్రామీణ ప్రాంతంలో కూడా యువత పెద్ద ఎత్తున పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ మద్దతు తెలియజేశాయి .పర్యావరణాన్ని కాపాడడం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు కర్తవ్యం అని నిపుణులు సూచిస్తున్నారు .చిన్నచిన్న మార్పులు చెట్లు నాటడం నీటిని ఆదా చేయడం ప్లాస్టిక్ తగ్గించడం మన భూమిని కాపాడుకోవడం కీలకపాత్ర అని తెలిపారు. 'ఎర్త్ డే 'సందర్భంగా ప్రకృతిని కాపాడితేనే భవిష్యత్ తరాలకు సురక్షితమైన భూమిని అందించగలం అనే సందేశాన్ని ప్రతి ఒక్కరు మనసులో నిలపాలి.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం

**వేములవాడ,ఏప్రిల్,21:ప్రజాజ్యోతి.**వేములవాడ నియోజకవర్గ పరిధి లోని వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారం భించారు..రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని విప్ సూచించారు

**ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మార్గదర్శకంలో అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ**

## ఫలాలు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.



**వేములవాడ,ఏప్రిల్,21:ప్రజాజ్యోతి.** వేములవాడ మున్సిపల్ కార్యాలయం లో తెలంగాణ మైనారిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తుర్క కాశ కమ్యూనిటీ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మున్సిపల్ అధికారులతో కలిసి చైర్మన్ పుల్కం రాజు అత్యంత పారదర్శకంగా నిర్వహించారు. ప్రభుత్వం అందజేసే టూల్ కిట్లు మరియు జనరేటర్ల కోసం వచ్చిన దరఖాస్తులను అధికారులతో కలిసి ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుచు బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే నిరంతరం శ్రమిస్తున్నా రని ఆయన మార్గదర్శకంలోనే అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్ర భుత్వ ఎమ్మెల్యే ప్రత్యే కచొరవవల్లతుర్క కాశ కమ్యూనిటీకి చెందిన వారికి ఉపాధి కల్పించేం దుకు పరికరాల పంపిణీకి శ్రీకారం చుట్టామని చై ర్మన్ వివరించారు. క్షేత్రస్థాయిలో అర్హత ఉన్న పేదవారి కి ఎమ్మెల్యే సహకారంతో న్యాయం చేస్తామని ఎంపిక ప్రక్రియలో ఎక్కడాజాప్యం లేకుండాపారదర్శకతపా టిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ భూల క్ష్మి,అధికారులుసిబ్బందికమ్యూనిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెద్దకుర్మపల్లి గ్రామంలో బడిబాట



**చొప్పదండి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం పెద్దకుర్మపల్లి ప్రాథమిక పాఠశాల లో అడ్మిషన్లు తీసుకోవాలని కోరుతూ మంగళవారం బడిబాట నిర్వహించారు. ఒకప్పుడు మూసివేసే పరిస్థి తుల్లో ఉన్న ప్రభుత్వ బడి నేడు ప్రగతి పథంలో ముందంజలో ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిమ్మల రేవతి తెలిపారు.బడిబాట ను విద్యార్థులు, తల్లిదండ్రులతో నిర్వహించారు.గత సంవత్సరం బదిలీపై వచ్చిన ప్రధాన ఉపాధ్యాయిని నిమ్మల రేవతి కృషి ఫలితంగా కేవలం ఇద్దరు విద్యార్థులతో నడిచిన బడి నేడు ఇరవై మంది విద్యార్థులతో కళకళలాడుతోంది. పాఠశాల గోడలే పాఠాలు చెప్పేలా ఆకర్షణీయ మైన పెయింటింగ్ , వర్డ్ వాల్ ఏర్పాటు చేశారు.దీని కొరకు దాతలు సహకరించారు. సుమారు డెబ్బై వేల రూపాయల విరాళాలతో స్పోర్ట్స్ డ్రెస్, పెయింటింగ్, సౌండ్ సిస్టమ్ లను ఏర్పాటు చేసి తరగతి గది వా తావరణం పిల్లలను ఆకర్షించేలా, నేర్చుకునేలా తీర్చిదిద్దారు.రాబోవు విద్యాసంవత్సరం కొరకు "బడిబాట" కార్యక్రమాన్ని మండల విద్యాధి కారిణి జ్యోతి, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ దినాకర్ ఆధ్వర్యంలో ఇప్పటి నుండే ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి, తల్లిదండ్రులకు ప్రభుత్వ బడి ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థుల సంఖ్యను మరింత పెంచే ప్రయత్నం చేస్తున్నారు. అంకితభావం ఉన్న ఉపాధ్యాయులు ఉంటే మూతపడే దశలో ఉన్న బడి కూడా ఆదర్శంగా నిలుస్తుందని పెద్దకుర్మపల్లి ప్రాథమిక పాఠశాల నిరూపిస్తోంది. ప్రధానోపాధ్యాయిని నిమ్మల రేవతి, ఉపాధ్యాయిని పద్మల కృషిని గ్రామస్తులు, విద్యాశాఖ అధికారులు అభినందిస్తున్నారు.

# సుల్తానాబాద్ అభివృద్ధికి శ్రీకారం

**చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజ-యరమణరావు**




**సుల్తానాబాద్, ఏప్రిల్ 21: (ప్రజా జ్యోతి) :**"సుల్తానాబాద్‌ను భరోబ ర్‌గా అభివృద్ధి చేస్తాను... సుందర పట్టణంగా తీర్చిదిద్దుతాను" అని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు స్పష్టం చేశారు. పట్టణంలోని ఊర చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేసేందుకు రూ.12 కోట్లతో చేపట్టనున్న పనులకు మం గళవారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... ఎంతోకాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న చెరువు అభివృద్ధి వల్ల సుల్తానాబాద్‌తో పాటు పరిసర గ్రామాల పంట పొలాలకు ఆయ కట్టు స్థిరీకరణ పెరుగుతుందని తెలిపారు. చెరువు కట్ట అభివృద్ధితో రవాణా సౌకర్యం మెరుగుపడటమే కాకుండా పట్టణ ప్రజలకు ఆహ్లాద కర వాతావరణం కలుగుతుందని పేర్కొన్నారు. టూరిజం అభివృద్ధి కోసం అదనంగా రూ.2 కోట్ల నిధులు మంజూరు చేయించేందుకు కృషి చే స్తానన్నారు.మున్సిపాలిటీ కార్యాల యం, ఆర్&బీ అతిథి గృహానికి కొత్త భవనాలు నిర్మిస్తామని తెలిపారు. తాను శివపల్లి గ్రామంలో పుట్టినా, సుల్తానాబాద్‌లోనే పెరిగినందున ఈ పట్టణంపై ప్రత్యేక మమకారం ఉందన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే ప్రజలు తన దృష్టికి తీసు కురావాలని, ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకోవాలని సూచించారు. గత పాలనలో అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని, తమ హయాంలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల నాటికి అన్ని హామీలు నెరవేర్చిన తర్వాతే ఓట్లు అడుగుతానన్నారు.

అన్నయ్య గౌడ్, తిప్పరాజు రమేష్, పుష్పలత, ప్రకాశ్‌రావు, రాజిరెడ్డి, మాజీ శ్రీనివాస్, పాల్గొన్నారు.

## డయాబెటిస్ రోగుల్లో కాళ్లకు రక్తప్రసరణ తగ్గడం (పి.ఏ.డి) పై అవగాహన అత్యవసరం

**యశోద హాస్పిటల్స్ -సికింద్రాబాద్ యూనిట్**



**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 21( ప్రజా జ్యోతి )** మంగళవారం కరింనగర్ లోని యశోద హాస్పిటల్ బ్రాంచ్ లో నిర్వహిం చిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్ యూనిట్ ప్రముఖ వైద్యులు డా.డి ప్రభాకర్ మాట్లా డుతూ డయాబెటిస్ ఉన్నవారిలో పెరిఫె రల్ ఆర్టీరియల్ డిసీజ్ (పి.ఏ.డి) సమస్య వేగంగా పెరుగుతుందిపి.ఏ.డి అనేది కాళ్లకు, పాదాలకు వెళ్ళ రక్తనాళాలు ఇరుకుగా లేదా మూసుకుపోవడం వల్ల రక్తప్రసరణ తగ్గిపోవడం అని తెలిపారు. డయాబెటిస్ రోగుల్లో ఈ సమస్య తీవ్రంగా ఉండి, చిన్న గాయాలు కూడా మానకుండా పుండ్లుగా మారే ప్రమాదం ఉందన్నారు. నరాల సమస్య కారణంగా కొందరిలో నొప్పి కూడా తెలియకపోవ చ్చని హెచ్చరించారు. డయాబెటిస్ రోగులు రక్త చక్కెరను కట్టు దిట్టంగా నియంత్రించుకోవాలని, పొగ తాగడం పూర్తిగా మానాలని, అవసర మైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నా యని తెలిపారు. ప్రతి రోజు పాదాలను పరిశీలించడం, గాయాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సలహా తీసు కోవడం చాలా ముఖ్యమని చెప్పారు. ముందస్తు అవగాహన, సకాలంలో చికిత్సతో కాలు కోల్పోయే ప్రమాదా న్ని పూర్తిగా నివారించవచ్చని స్పష్టం చేశారు.డా.ప్రభాకర్ హాస్పిటల్స్ మార్కె టింగ్ సిబ్బంది నవీన్ చక్రవర్తి, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

## వేములవాడలో వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**వేములవాడ,ఏప్రిల్,21:ప్రజాజ్యోతి.** వేములవాడ రూరల్ పట్టణ పరి ధిలోని శాత్రాజ్‌పల్లి గ్రామంతో పా టు వట్టెంల, ఫాజుల్‌నగర్, నమి లిగుండుపల్లె, చెక్క పల్లి, ఆచ్చన్న పేట, వెంకటంపల్లి, నూ కలమర్రి, మర్రిపల్లి, హనుమాజీపేట, బొల్లా రం, మల్లారం గ్రామాలలో మంగ ళవారం వరి ధాన్యం కొనుగోలు కేం ద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ప్రారం భించారు. . రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు, మా ర్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డైరెక్ట ర్లు సర్పంచులు ఉప సర్పంచు లు కౌన్సిలర్లు వార్డు సభ్యులు వివిధ విభాగాల అధ్యక్షులు రై తులు ,మహిళలు ,యువకులు ప్రజలు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.





## అంగన్వాడి సెంటర్లో గ్రాడ్యుయేషన్ డే,పోషణ పక్షం,బాలమేల నిర్వహణ

**ధర్మారం ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి న్యూస్):** మండలంలోని పత్తిపాక గ్రామంలో అంగన్వాడి సెంటర్-1లో చిన్నారుల అభివృద్ధికి దోహదపడే పలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.అంగన్వాడి టీచర్ నీలం వరలక్ష్మి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే,పోషణ పక్షం,బాలమేల కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి.ఈ సందర్భంగా ప్రీస్కూల్ పూర్తి చేసిన చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి వారిని ప్రోత్సహించారు. తల్లులకు కూడా పోషకాహారం,శుభ్రత,పిల్లల ఆరోగ్యం గురించి వివరిం చారు.బాలమేల కార్యక్రమంలో చిన్నారులు పాటలు,నృత్యాలు,ఆటలు ప్రదర్శిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు.పిల్లల ప్రతిభను వెలికితీసేలా టీచర్లు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందాల శ్రావణి, ఉప సర్పంచ్ పూసాల మల్లేశం,వార్డు సభ్యులు ఎదుల్ల. అంజయ్య,రేషవేణి మహేష్, కర్నె. నరేష్, ఎల్మదాసరి అంజమ్మ, కార్యద ర్శి కిరణ్ కుమార్,ఎం.ఎల్.హెచ్.పి శ్రీలత, ఏఎన్ఎం లక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ వరలక్ష్మి,తట్ల.పద్మ,ఆశా వర్కర్ మమత,తల్లులు గర్భిణీ స్త్రీలు,బా లింతలు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలకు మజ్జిగ, ఓఆర్ఎస్ పంపిణీ

కొడిమ్యాల,ఏప్రిల్ 21,(ప్రజాజ్యోతి): మండలంలోని సూరంపేట గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తు న్న కూలీలకు మంగళవారం స్థానిక సర్పంచ్ అక్కేనపెల్లి గంగవ్వ మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వేసవి కాలంలో తీవ్ర ఎండల కారణంగా కార్మికు లు డీహైడ్రేషన్‌కు గురికాకుండా, వారి ఆరోగ్యాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుమల్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మద్యం వ్యసనం తెచ్చిన విషాదం

(మొదటి పేజీ తరువాయి)



ఇటుకతో దాడి చేయడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన పెద్దపల్లి పట్టణంలోని ఈద్గా కాలనీలో మంగళవారం కలకలం రేపింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఈద్గా కాలనీకి చెందిన సయ్యద్ జాబేర్ లారీ క్లీనర్‌గా పనిచేస్తుండేవాడు. అతనికి ఇద్దరు భార్యలు. మొదటి భార్యకు విడాకులు ఇచ్చి, ఆమె సోదరినే రెండో వివాహం చేసుకున్నాడు. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. మొదటి భార్య కుమారుడు, రెండో భార్య పిల్లలు అందరూ కలిసి ఒకే ఇంట్లో నివసిస్తున్నారు.కుటుంబ పోషణ కోసం పిల్లలు హోటళ్లలో పనిచేస్తున్నారు. అయితే జాబేర్ కొంతకాలంగా మద్యానికి బానిసై పనికి వెళ్లడం మానేశాడు. పిల్లలు కష్టపడి సంపాదించిన డబ్బులను మద్యం కోసం అడుగుతూ వారిని తరచూ శారీరకంగా, మానసికంగా వేధించేవాడు.గొడవ ముదరడంతో ఆగ్రహానికి లోనైన 18 ఏళ్ల కుమారుడు ఇంటి వద్ద ఉన్న ఇటుకతో తండ్రి తలపై బలంగా కొట్టాడు. దీంతో తీవ్ర రక్తస్రావం కావడంతో జాబేర్ అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై లక్ష్మణరావు సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితుడైన కుమారుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## నాచుపల్లిలో కోతుల బెడదకు చెక్



**కొడిమ్యాల,ఏప్రిల్ 21,(ప్రజాజ్యోతి):**మండలంలోని నాచుపల్లి గ్రామంలో కోతుల బెడద కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక సర్పంచ్ బొడ్డెల్లి నాగమణి మంగళవారం కోతుల పట్టివేత కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇందుకోసం ప్రత్యేక కోతుల పట్టివేత బృందాన్ని గ్రామానికి రప్పించి, మొదటిరోజే గ్రామపంచాయతీ ఆవరణలో సంచరిస్తున్న సుమారు 100 కోతులను బంధించారు.పట్టుబడ్డ కోతులను ఎలాంటి హాని కలగకుండా అటవీప్రాంతంలో విడిచిపెట్టనున్నట్లు సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇరికి మమత,తదితరులు పాల్గొన్నారు.



## కరెంటు సమస్యలపై స్పందించడం మా బాధ్యత

**కొనరావుపేట, ఏప్రిల్. 21(ప్రజాజ్యోతి)** కరెంటు సమస్యలపై స్పందించడం మా బాధ్యత అని కోనరావుపేట సెస్ లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం పేర్కొన్నారు. విద్యుత్ రంగంలో పనిచేసే ప్రతి ఉద్యోగి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్పీడీసీఎల్ వేములవాడ సర్కిల్ పరిధిలోని కోనరావుపేట మండలం పల్లి మక్త గ్రామంలో మంగళవారం పొలం బాట ప్రజా బాట క్షేత్రస్థాయిలో రైతులకు ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిన్నా అనూష అనిల్ కుమార్, శ్రీనివాస్, వార్డు సభ్యులు చిద్రవేణి నరేష్, లైన్మెన్ శ్రీనివాస్, రైతులు రాములు ,మల్లేశం, రమేష్, , విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి



**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి**

మొదటి విడతలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు చివరి దశ నిర్మాణ పనులు నెలాఖరులోగా పూర్తి చేసుకునేలా దృష్టిసారించాలని పెద్దపల్లి జిల్లా హౌసింగ్ పీడీ రాజేశ్వర్ ఆదేశించారు. ప్రాజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మండలం దేవునిపల్లి, అప్పన్నపేట, గోపయ్యపల్లి, కనగర్తి, బ్రాహ్మణపల్లితోపాటు పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయడానికి సూచనలు, సలహాలు అందించారు.నివాసయోగ్యంగా ఉండేలా ఇండ్ల నిర్మాణ పనులు తక్షణమే పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇంటి పనులు పూర్తి చేసిన లబ్దిదారులకు వెంటనే చివరి బిల్లులు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇండ్ల నిర్మాణాలు ఆలస్యం అయితే ఇబ్బందులు పడతారని, అలా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత లబ్దిదారులదేనన్నారు. ఇండ్ల నిర్మాణాలు 100 శాతం పూర్తయ్యేలా నిత్యం గృహనిర్మాణ శాఖ అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ డిఈ పరమా చారి, ఏఈ రహమాన్, పంచాయితీ కార్యదర్శులు, లబ్దిదారులు పాల్గొన్నారు



## కెనాల్ పనులను ప్రారంబించిన సర్పంచ్ ఎలుక అంజనేయులు

**తిమ్మాపూర్ ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):**కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామంలో ఉపాధి హామీ పనిలో భాగంగా కొత్తగా మంజూరు అయిన ఫీడర్ కెనాల్ పనులను ప్రారంబించిన సర్పంచ్ ఎలుక అంజనేయులు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కూలీలను ఉద్దేశించి వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ఉదయం 6:30 గంటలకు వచ్చి 10:30 వరకు పనులు ముగించుకొని వెళ్లాలాని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి వార్డు సభ్యులు బోయిని శంకరయ్య, కనపర్తి చంద్రశేఖర్ రైతులు ఎడ్ల లింగారెడ్డి తమ్మన్న వేణి రాజయ్య రాజు సంపత్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతి,పర్శరాములు మరియు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## ఐకెపి సెంటర్ ను ప్రారంభం

**తిమ్మాపూర్ ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామం లో మంగళవారం ఐకెపి సెంటర్ ను ప్రారంభించిన సర్పంచ్ పొన్నాల సంపత్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని సిబ్బంది ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, మహాత్మానగర్ గ్రామ కార్యదర్శి శ్రీనివాస్,మునిగంటి రాజేందర్, వ్యవసాయ శాఖ అధికారులు రైతులు గ్రామ ప్రజలు పాల్గొనడం తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు భరోసానిచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్**

**మంథని, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి);** రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతులకు భరోసానిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని శ్రీరాంనగర్, గంగాపురి, శ్రీపాద కాలనీ, అంగుళూరు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.మండలంలోని సూరయ్యపల్లి, కాకర్లపల్లి, ఖానాపూర్, ఎక్లాస్ పూర్ కొనుగోలు కేంద్రాలను సర్పంచులు ఆర్ల నాగరాజు, కనవేన కొమురయ్య, సంగెం అరుణగట్టయ్య, బొడ్డు రజిత శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జిల్లా అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. నస్తూరుపల్లి లో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందని అన్నారు. వంశీధర్, స్రవంతి రమేష్‌బాబు, రాజు, సమ్మయ్య, అశోక్ కుమార్, రాజ బాపు, లింగయ్య, సత్యనారాయణ, శ్రీనివాస్, గుండా పాపా రావు, ఓదెలు, గోవిందుల రమేష్, భీముని వెంకట స్వామి, రైతులు, పాల్గొన్నారు.





## ఏదిగిన కొడుకు మృతి తట్టుకోలేని కుటుంబం, ధైర్యం చెప్పిన ప్రణవ్

**వీణవంక,ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి )**

వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో మాజీ మండల అధ్యక్షులు మాసాడి మాధవరావు కుమారుడు శ్రీధర్ రావు ఇటీవల మృతి చెందడం కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలో ముంచింది. ఏదిగిన కొడుకు మృతి చెందడం తట్టుకోలేని పరిస్థితిలో ఉన్న కుటుంబ సభ్యులను హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.శ్రీధర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రణవ్, కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## తహశీల్దార్ తండ్రి మృతికి సంతాపం



**జమ్మికుంట, ఏప్రిల్21 ( ప్రజాజ్యోతి ):**జమ్మికుంట తహశీల్దార్ నల్లా వెంకట్ రెడ్డి తండ్రి నల్లా నారాయణరెడ్డి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు.మంగళవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం గ్రామం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ వాసాల రామస్వామి హాజరై నల్లా నారాయణరెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. పట్టణ కౌన్సిలర్లు ఏగిత అశోక్, పొనగంటి విష్ణు, మాచర్ల రాజు, పాతకాల అనిల్, గుర్రం పరుశురాం, యట్ల అశోక్, కూతాడి తిరుపతి, మారేపల్లి అజయ్ కుమార్ పాల్గొన్నారు.



## ఉపాధి హామీ నిధులతో వంటగది ప్రారంభం

**కథలాపూర్, ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):** సిరికొండ గ్రామంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన నూతన వంటగదిని మంగళవారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిధుల మంజూరులో ప్రత్యేక చొరవ తీసుకున్న కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి చెన్నమనేని వికాస్ రావుకు నాయకులు,గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ వంటగది ద్వారా విద్యార్థులకు, చిన్నారులకు సౌకర్యవంతమైన వంట ఏర్పాట్లు కల్పించబడనున్నాయని బిజెపి మండల అధ్యక్షుడు మల్యాల మారుతి తెలిపారురవి, మల్లయ్య, మారుతి, నర్సారెడ్డి, రాచమడుగు వెంకటేశ్వరావు, కాసోజి ప్రతాప్, లింబాద్రి, శ్రీకర్,నర్సింగం,పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూం కాలనీలో మున్సిపల్ ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం




**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి;**పెద్దపల్లి పట్టణంలోని కూనరం రోడ్డులో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, వైస్ చైర్‌పర్సన్ ముస్కాన్ నాజ్ నాయర్ అలీ, కౌన్సిలర్లు వెన్నం సుజాత, ఈర్ల స్వరూపలను శాలువాలు, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు.కాలనీలో ఉన్న శానిటేషన్ పనులను ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేయడంతో పాటు కరెంట్ పోల్స్, వీధిదీపాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఇంటర్నల్ రోడ్ల నిర్మాణాన్ని కూడా త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలు పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని చైర్మన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.శ్రీనివాస్, వడ్డే సంపత్, ఉపాధ్యక్షులు గడ్డం రవి, జీడీ కిరణ్, కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, గౌరవ సభ్యులు సాబీర్ పాషా, అజ్మాత్, లక్ష్మణ్, కనకయ్య, శ్రీనివాస్, సతీష్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం




**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి;**కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్‌పీడీసీఎల్ పెద్దపల్లి సర్కిల్ కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మందికి ఆసుపత్రి ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రాకేష్, జనరల్ సర్జన్ డాక్టర్ తాహా, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... పెద్దపల్లి సర్కిల్ ఎన్‌పీడీసీఎస్ ఉద్యోగులు, సిబ్బందికి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో పండుగలు, సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. .బాలయ్య, రాజబ్రహ్మాచారి, వి.ప్రభాకర్, . తిరుపతయ్య, జె.రాంచందర్‌రావు, కరుణాకర్, హరీష్, పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో సీక్రెట్ పేకాట గూడు బట్టబయలు

- ఒక్కసారిగా దాడి... 17 మంది అరెస్ట్
- రూ.6.74 లక్షల నగదు స్వాధీనం
- 16 మొబైల్ ఫోన్లు,2 బైకులు,2 కార్లు సీజ్



**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 21,ప్రజా-జ్యోతి:**కరీంనగర్‌లో సీక్రెట్ పేకాట గూడుపై పోలీసులు భారీ దాడి నిర్వహించి గూడు బట్టబయలు చేశారు.త్రి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుభాష్ నగర్‌లో ఓ ఇంటిని కేంద్రంగా చేసుకుని డబ్బులు పెట్టి మూడు కార్డులతో జూదం నిర్వహిస్తున్న ముఠాను సోమవారం రాత్రి పోలీసులు పట్టుకుని మొత్తం 17 మందిని అరెస్ట్ చేశారు,పట్టుబడిన వారిలో రాజకీయ నాయకులు,పత్రిక విలేకరులు వ్యాపారవేత్తలు ఉన్నట్లు సమాచారం.త్రీ టౌన్ సిఐ జి. తిరుమల్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం సాయంత్రం సుభాష్‌నగర్ లోని సింగిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇంటిలో కొంతమంది వ్యక్తులు గుంపుగా చేరి డబ్బులు పెట్టి మూడు కార్డులతో జూదం ఆడుతున్నారని సమాచారం వచ్చింది.వెంటనే ఎస్సై బి. చెరాలు పోలీస్ సిబ్బందితో కలిసి అదే రోజు రాత్రి ఆ ఇంటిని చుట్టు ముట్టి లోపలికి ప్రవేశించి తనిఖీలు చేపట్టారు.ఇంటిలో రెండు టేబుళ్లు ఏర్పాటు చేసి,కార్డులతో డబ్బులు పెట్టి జూదం జరుగుతున్నట్లు గుర్తించి వెంటనే అక్కడ ఉన్న వారిని అదుపులోకి తీసుకున్నారు.అరెస్టు అయిన నిందితుల్లో సిరిపురం నాగభూషణం,చింతల రవీందర్,బండ రత్నాకర్ రెడ్డి,గోదాల రాజిరెడ్డి,జంగ దేవేందర్ రెడ్డి,దొంతుల భరత్,ముష్కం ఉపేందర్,తల్లపల్లి తిరుపతి,రవికంటి సందీప్,మేచినేని శ్రీనివాస్ రావు,కేతిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి,ఎల్లయ్య,తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు,అలువోజు సంపూర్ణ చారి,బొట్టు రవీందర్,వడ్డికవి కుమార్ రెడ్డి,గడ్డం విద్యాసాగర్ ఉన్నారు,నిందితుల వద్ద నుంచి పోలీసులు మొత్తం రూ. 6,74,280 నగదు, 16 మొబైల్ ఫోన్లు,104 ప్లేయింగ్ కార్డులు,2 బైకులు,2 కార్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సిఐ తెలిపారు,



## జాతీయ ఎర్త్ డే సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పోస్టర్ ఆవిష్కరణ

**కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్**

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి;**జాతీయ ఎర్త్ డే సందర్భంగా పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించినట్లు జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి శ్రీ బండి ప్రకాష్ తెలిపారు.ఈ సందర్భంగా *కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్ మాట్లాడుతూ* పర్యావరణ సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. చెట్ల పెంపకం, నీటి సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు వంటి అంశాల్లో ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించేందుకు సమాజంలోని అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు .ఈ పోస్టర్‌ను జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల వద్ద ప్రదర్శించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జి. శారద, . షేక్, రవీందర్, శ్రీ హనుమంతు, జి.సి. విత, అంజన్ కుమార్ పాల్గొన్నారు.

## దాతల సహకారంతో 1827 రోజులు అన్నదానం




***మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్***
**వేములవాడ,ఏప్రిల్,21:ప్రజాజ్యోతి.**
ట్రస్టు ఆధ్వర్యంలో దాతలు అందిస్తున్న సహకారంతో నిర్వ హిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున లక్ష్మీ గణపతి రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని *నేటి అన్న దాతలుగా* చిరంజీవి మరింగంటి అనిరుద్ చార్య పుట్టినరోజు సందర్భంగా అమ్మ నాన్న గారైన మరింగంటి మాధవి గిరిధరా చార్య దంపతులు, మల్యాల కార్తీష జయంతి సందర్భంగా అమ్మ నాన్న మల్యాల శ్రీనివాస్ రేఖ దంపతులు, కీ.శే. గొట్టం నర్సయ్య వర్ధంతి సందర్భంగా వీరి సతీమణి దేవలక్ష్మి కుమారుడు కోడలు శ్రీనివాస్ లక్ష్మి దంపతులు రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు ఒక్కపూట భోజనం అందించారు సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు సంప్రదించాలని, ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నాగుల చంద్రశేఖర్ పొలాస రాజేందర్ పసుల శ్రీధర్ మఠం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## భీమాతో లభించిన భరోసా : మృతుడి కుటుంబానికి రూ. 2 లక్షల చెక్కు అందజేత




**బీర్ పూర్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** బీర్ పూర్ మండలంలోని చిత్రవేనిగూడెం గ్రామానికి చెందిన తొడసం రాము (47) ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. అయితే, రాము బీర్ పూర్ మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కింద భీమా కలిగి ఉండటంతో, ఆయన కుటుంబానికి త్వరితగతిన ఆర్థిక సాయం అందింది.ఈ క్రమంలో మంగళవారం నాడు గ్రామ సర్పంచ్ మారుతి మరియు పంచాయతీ కార్యదర్శి లివిన్ సమక్షంలో రూ. 2,00,000/ విలువైన చెక్కును నామినీ అయిన రాము భార్య తొడసం జంగుభాయికి అందజేశారు.మేనేజర్ విక్రమ్ మరియు లిటరసీ అధికారులు మాట్లాడుతూ.. సామాన్యులకు భీమా పథకాలు కొండంత అండగా ఉంటాయని, ప్రతి ఒక్కరూ భీమా చేయించుకోవాలని సూచించారు. అలాగే ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. యువ నాయకులు కిరణ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై టాస్క్ ఫోర్స్ దాడులు

**కథలాపూర్, ఏప్రిల్ 21(ప్రజా-జ్యోతి):** మండలంలోని ఎరువుల దుకాణాలపై డివిజనల్ స్థాయి టాస్క్ ఫోర్స్ బృందం మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించింది. ఎరువుల నిల్వలు, అమ్మకాల విధానం వంటి అంశాలపై అధికారులు సోదాలు చేపట్టారు. ఎరువుల బుకింగ్ యాప్ వినియోగం, డీలర్ల ద్వారా జరుగుతున్న విక్రయాలపై కూడా సమీక్షించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎరువుల సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆన్లైన్ బుకింగ్ ద్వారానే ఎరువులు అమ్మకాలు జరపాలని అధికారులు సూచించారు. రమేష్, ఏడిఎ టెక్ రాజు నాయుడు, యోగిత పాల్గొన్నారు.



# ఆవునూర్, తుర్కపల్లి గ్రామాల్లో ఐకెపి సెంటర్ల ప్రారంభం



**ముస్తాబాద్, ఏప్రిల్ 21 ( ప్రజా జ్యోతి ):**ముస్తాబాద్ మండలంలోని ఆవునూర్ మరియు తుర్కపల్లి గ్రామాల్లో ఐకెపి సెంటర్లను ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సింలు , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ప్రారంభించారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:**

దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుల సంక్షేమం కోసం గత రెండున్నర సంవత్సరాల్లో లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం రైతు అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.

రెండు లక్షల వరకు రుణమాఫీ, రైతు భరోసా, పంట బీమా, సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు వంటి అనేక పథకాల ద్వారా రైతులకు మేలు చేస్తున్న ప్రభుత్వం ఇదే అని పేర్కొన్నారు. చివరి గింజ వరకు వడ్లను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కాళేశ్వరం ప్రాజెక్ట్ సహకారంతో తెలంగాణ దేశానికి అన్నం పెట్టే రాష్ట్రంగా ఎదిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ రెడ్డి భాగ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రామ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుండం నర్సయ్య, మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు తాళ్ల విజయ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు కొండం రాజిరెడ్డి, మిర్యాలకర్ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు, దుర్గాప్రసాద్, బండారి సాయి, మహిళా సమాఖ్య అధికారులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వీవో భవనానికి భూమిపూజ

**ఇల్లందకుంట ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):**పాతర్లపల్లి గ్రామంలో మహిళా సంఘాల బలోపేతానికి మరో ముందడుగు పడింది. మహిళల సమావేశాలు, శిక్షణలు మరియు ఇతర కార్యక్రమాల నిర్వహణకు నూతనంగా నిర్మించనున్న వీవో (VO) భవనానికి మంగళవారం సర్పంచ్ బైరెడ్డి వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా భూమిపూజ నిర్వహించారు.కుమార్, వార్డు సభ్యులు నవీన్, రోహిణి, అఖిల, శ్రావణ్, రేణుకచిరంజీవి, అరుణ, స్వామి, బైరెడ్డి అమ్మిరెడ్డి, అబ్బిడి మహిపాల్ రెడ్డి, మహిళా సంఘాల అధ్యక్షురాలు బైరెడ్డి కవిత, బైరెడ్డి లక్ష్మి, శృతి, సిఏ తిరుమల, గ్రామ పంచాయతీ సిబ్బంది తిరుపతి, సమ్మయ్య, రాజయ్య, పవన్ తదితరులు పాల్గొన్నారు.గ్రామ మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# కొదురుపాకలో ఉచిత వైద్య శిబిరం

**సుల్తానాబాద్, ఏప్రిల్ 21: (ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కొదురుపాక గ్రామపంచాయతీలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కరీంనగర్‌కు చెందిన మెడికవర్ ఆసుపత్రి సహకారంతో ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఉత్తమ కుమారి, ఉప సర్పంచ్ కోదాటి తిరుపతిరావు పాలకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఉత్తమ కుమారి మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ తమ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని, అదే ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉప సర్పంచ్ కోదాటి తిరుపతిరావు మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలను తరచూ నిర్వహించేందుకు కృషి చేస్తామని అన్నారు. శిబిరంలో డాక్టర్ నాగరాజు, గుర్రపు కిరణ్ తదితర వైద్యులు పాల్గొని రోగులకు సేవలు అందించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# చొప్పదండి మండలంలో కలెక్టర్, అదనపు కలెక్టర్ పర్యటన




**చొప్పదండి, ఏప్రిల్ 21 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలంలో కలెక్టర్ చిత్రా మిశ్రా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి మంగళవారం ఆకస్మిక పర్యటన చేశారు. చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్యుమరేటర్లు ,సూపర్వైజర్లకు ఏర్పాటుచేసిన మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ తప్పులు లేకుండా కుటుంబ సభ్యుల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. అనంతరం గుమలాపూర్, కాట్లపల్లి ,మల్లన్న పల్లి గ్రామాల్లో ఉన్న మంచినీటి బావులను అదనపు కలెక్టర్ తో పాటు పంచాయతీరాజ్ ఆర్ బ్ల్యూఎస్ అధికారులతో కలిసి కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆయా గ్రామాల్లో జనాభా అవసరాలకు అనుగుణంగా నీటిని అందించి నేటి సమస్య తలెత్తకుండా చూడాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సూచించారు. సిబ్బంది హాస్టల్ లోనే ఉండాలని, నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిపిఓ జగదీశ్వ

# హనుమాన్ దీక్ష స్వాముల పై దాడి

**ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై ఫిర్యాదు**



**ఇల్లందకుంట ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండల పరిధిలోని టేకుర్తి గ్రామంలో హనుమాన్ దీక్షలో ఉన్న స్వాములపై ప్రభుత్వ ఉపాధ్యాయుడు దురుసుగా ప్రవర్తించిన ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామంలోని పురాతన ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న స్వాములను భయాందోళనకు గురి చేస్తూ పూజలు ఆపాలని ఒత్తిడి చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. హనుమాన్ దీక్షలో భాగంగా స్వాములు దేవాలయం వద్ద కుటీరాలు ఏర్పాటు చేసుకుని నివసిస్తూ పూజలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో, జమ్మికుంట బాయ్స్ హైస్కూల్‌లో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు రామ్ రాజయ్య టేకుర్తి గ్రామానికి వచ్చి పాఠశాలలో స్వాములు ఉండకూడదని చెప్పి, పాఠశాల గేటుకు తాళం వేసి వారిని భయభ్రాంతులకు గురి చేసినట్లు స్వాములు, గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.తనకు సంబంధం లేని పాఠశాలకు తాళం వేయడం ఏ అధికారం మీద చేశాడని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు, సుమారు వందమంది స్వాములతో కలిసి ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.రామ్ రాజయ్యపై తక్షణ చర్యలు తీసుకుని హనుమాన్ దీక్ష స్వాములకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సుల్తానాబాద్, ఏప్రిల్ 21: (ప్రజా జ్యోతి)** రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, పండించిన ధాన్యానికి సరైన ధర అందేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు. మంగళవారం సుల్తానాబాద్ పట్టణంలోని సుగ్లంపల్లి సింగిల్ విండో కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడం ఎంతో కీలకమని అన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా మధ్యవర్తుల ప్రమేయం తగ్గి, రైతులకు నేరుగా లాభం చేకూరుతుందని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగంగా జరుగేలా అధికారులకు సూచనలు ఇచ్చినట్లు వెల్లడించారు. రైతులు ఎటువంటి సందేహాలు లేకుండా తమ ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని పిలుపునిచ్చారు.డిప్యూటీ కలెక్టర్, జిల్లా సరఫరా అధికారి శ్రీమల, ప్రకాష్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్, శ్రీగిరి శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, సీఈవో బూరుగు సంతోష్ స్థానిక కౌన్సిలర్ ఈర్ల స్వరూప శేఖర్ తో పాటు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, దుగ్యాల సంతోష్ రావు అధికారులు కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.



**ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోకుండా,**

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని నాయకుల పిలుపు

**వేములవాడ ,ఏప్రిల్,21:ప్రజాజ్యోతి** చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ మరాఠీ మల్లిక్,గ్రామ పాలకవర్గం కలిసి మంగళవారంరోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులుతాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి, మద్దతు ధర పొందాలని కోరారు. కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి, నిబంధనల ప్రకారం మద్దతు ధర తీసుకోవాలని సూచించారు. గ్రామంలో ధాన్యం సేకరణ ప్రక్రియ ఏప్రిల్ 2 1వతేదీ నుండి ప్రారంభమైందని పంట పూర్తిస్థాయిలోఅయిపోయే వరకు వడ్లకొనుగోలునిరంతరాయం గా కొనసాగుతుందని రైతులకు భరోసా ఇచ్చారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జీవన్ రెడ్డి, వార్డు సభ్యులు సుగుణాకర్,రాజు ,బాబు,గుల్లప్రసాద్ తో పాటు రైతులు పెరుక గంగరాజు, చింతకుంట గంగాధర్, శ్రీనివాస్రెడ్డి,ఉప్పుల నవీన్,పేరుక రాజయ్య, ముప్పిడి సత్తయ్య, శ్రీధర్, గణేష్ మరియు ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై కేంద్ర మంత్రిని కలిసిన మండల బీజేపీ నాయకులు



**ముత్తారం,ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి)**మండలం ఓడేడు గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు మంగళవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను కరీంనగర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి హరీష్ రావు, ఓడేడు గ్రామ ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్ గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకుపోగా గ్రామంలో మౌలిక వసతులు, అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన సదుపాయాలపై అభివృద్ధి కేంద్ర మంత్రి బండి సంజయ్ నిధులు త్వరలో సమకూర్చుతామని తెలిపినట్లు వారు అన్నారు. బీజేపీ నాయకుడు ముత్తారం వార్డు సభ్యుడు ఐదా రమేష్, నికేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటి-జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యాసంస్థల ప్రభంజనం




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 21( ప్రజాజ్యోతి ):**సోమవారం ప్రకటించిన ఐఐటిజెఇఇ మెయిన్స్ 2026 ఫలితాలలో జాతీయ స్థాయిలో శ్రీ చైతన్య విద్యార్థులు అద్భుత ర్యాంకులు సాధించారు. వివిధ కేటగిరిలో యం. సిరిచందన 143, టి. సాయి సిరి 164, యం. శ్రీ సంజన 1008, కె. అభినవ్ 1141, కె. నిఖిల్ 2010,వి . కీర్తన 5699, సిహెచ్ కీర్తన 7074, యం. శ్రీరాంరెడ్డి 14515, భూక్య శ్రీవిద్య 15870, గుగ్లవత్ యోగేశ్వర్ 17557, గుర్లవత్ పల్లవి 19745. ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారు.జె ఈ ఈ మెయిన్స్ పరీక్షకు హాజరు అయిన వారిలో 50% మంది విద్యార్థినీ, విద్యార్థులు ఐ.ఐ.టి అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించడంలో శ్రీచైతన్య మరో సంచలనం సృష్టించిందని విద్యాసంస్థల చైర్మన్ రమేష్‌రెడ్డి తెలిపారు . అను నిత్యం పర్యవేక్షణ మరియు జే.ఈ. ఈ మెయిన్స్ పరీక్ష నిర్వహించే వరకు శ్రీచైతన్య విద్యార్థులలో అత్మస్థైర్యం నింపడం వలన ఈ రోజు ఇంతటి ఘన విజయం సాధించగలిగామన్నారు.శ్రీ చైతన్య విద్యార్థులు ఐఐటి మరియు మెయిన్స్లో సీట్లు సాధించడంలో తమ సత్తా చాటారు. మెయిన్స్ 2026 లో అత్యున్నత ర్యాంకులు సాధించిన విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను మనస్పూర్తిగా చైర్మన్ రమేశ్ రెడ్డి అభినందించారు ప్రతి ముగ్గురిలో ఇద్దరిని అడ్వాన్స్డ్ కు క్వాలిఫై అయ్యేలా తీర్చిదిద్దిన ఘనత శ్రీచైతన్యదేనని తెలిపారు.ఈ విజయ సాధనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పడిన ఆధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి,డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్, ఎజియం శ్రీనివాస్ అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.



గజ సింగవరం ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న

## నా స్క్రాప్ చైర్మన్ రవీందర్ రావు

**గంభీరావుపేట ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి);**గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామం మండల ప్రాథమిక పాఠశాలలో జరిగిన వార్షికోత్సవంలో పాల్గొన్న కే డి సి సి బ్యాంక్ మాజీ చైర్మన్ కొండూరు రవీందర్రావు, సర్పంచ్ ఉమా రెడ్డి విమల శంకర్ రెడ్డి పాల్గొని చిన్నారి బాలబాలికలకు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు మాట్లాడుతూ,,వారి భవిష్యత్తు నిర్మాణం కోసం ప్రసంగించిన నాఫ్స్కాబ్ చైర్మన్ శ్రీ కొండూరు రవీందర్ రావు చాలా ఉన్నత స్థాయికి ఎదగాలని వారు విద్యార్థులను కోరారు. ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతులకు మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాలు

**గంభీరావుపేట ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):**గంభీరావుపేట మండలంలో గోరంటాల, నాగంపేట, ముస్తఫా నగర్, నర్మల , కొత్తపల్లి, గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను మంగళవారం రోజున మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, తాసిల్దార్ మారుతి రెడ్డి, సర్పంచులు మల్లు గారి పద్మ, మద్దుల రాజిరెడ్డి, బండ సుకన్య, ఎర్రం లతిక, అర్చన, నాగపురి బాలరాజ్ గౌడ్, కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా రైతుల సౌకర్యం కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మరియు ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని,కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఏపిఎం జయసుధ, సలావుద్దీన్, చందుపట్ల రాజిరెడ్డి ,, కొమిరిశెట్టి, భాగ్య, గారి నర్సా గౌడ్, అజం, కొమిరిశెట్టి లక్ష్మణ్, మల్యాల రాజ్వీర్, అక్కపల్లి బాలయ్య ,ఎర్ర మంజిరెడ్డి, మేడ భాస్కర్ , గుర్రం రాజు గౌడ్ ,నాయకులు అంజా గౌడ్, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా బోర్లు.. బోరు లారీ సీజ్




**చిగురుమామిడి/ఏప్రిల్ 21; ప్రజా జ్యోతి** చిగురుమామిడి మండలంలోని నవాబు పేట గ్రామంలో అనుమతులు లేకుండా సాగుతున్న బావి తవ్వకాలపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకున్నారు. గ్రామానికి చెందిన బోయిని లక్ష్మీ అనే మహిళా రైతు సర్వే నంబర్లు 735, 736/ఈ పరిధిలో ఉన్న తన వ్యవసాయ భూమి పక్కనే, మరో రైతు రవీందర్ రెడ్డి అనుమతి లేకుండా గత వారం రోజులుగా బావి తవ్వకాలు చేపట్టి, సైడ్ బోర్లు వేయిస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 19న బోరు లారీని తీసుకువచ్చి సంబంధిత శాఖ అనుమతి లేకుండానే బోర్లు వేయించారని గుర్తించిన లక్ష్మీ, సోమవారం చిగురుమామిడి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన తహశీల్దార్ ఎం. రమేష్ ఆదేశాల మేరకు మంగళవారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు, జీపీఓ శ్రీనివాస్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. పరిశీలనలో అనుమతులు లేకుండా బోర్లు వేయిస్తున్న విషయం నిజమని తేలడంతో అధికారులు బోరు లారీని సీజ్ చేసి, తదుపరి చర్యలు ప్రారంభించారు.



## వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) :**తంగళ్ళపల్లి మండలం పాపయ్యపల్లి గ్రామంలో ఎఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్ మరియు సర్పంచ్ చెన్నవేని పరుశ రాములు యాదవ్ ఆధ్వర్యంలో వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఏఎంసి వైస్ చైర్మన్ మాట్లాడుతూ రైతులకి ఇబ్బందులు కలగకుండా చూస్తామని లారీలు సకాలంలో అందేలా చూసి పూర్తిస్థాయిలో వడ్లు కొనుగోలు చేస్తామని తెలిపారు. ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగ్గం గౌడ్,పాపయ్య పల్లె సర్పంచ్ చెన్నవేని పరుశరాములు యాదవ్,ఉప సర్పంచ్ గోగు అనిల్ యాదవ్,చెన్నవేని తిరుపతి యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆరేపల్లి బాలు,పొన్నం పరశురాములు,అనుముల శైలజ, శ్రీకాంత్ గౌడ్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వేల్పుల ప్రసాద్ యాదవ్ మరియు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## మడిపల్లి మసీదు దర్గా నూతన కమిటీ ఎన్నిక



**జమ్మికుంట,ఏప్రిల్21 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ అలంగీర్ మసీదు దర్గాకు నూతన కమిటీని మంగళవారం ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహమ్మద్ రజాక్, ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ సాదిక్, కోశాధికారిగా మహమ్మద్ రజాక్, కార్యదర్శిగా మహమ్మద్ రియాజ్ ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకుడిగా మహమ్మద్ అంకుష్ వ్యవహరించారు. ఈ కమిటీ రెండేళ్లపాటు కొనసాగనుంది.ఈ కార్యక్రమంలో మజీద్ ఇమామ్ జలాలుద్దీన్, కుల పెద్దలు మహమ్మద్ యాకూబ్, అజ్మీర్, జహంగీర్, ఫయాజ్, ఫారూఖ్, సమ్దాన్, చాంద్ పాషా, రహమాన్, అల్లావుద్దీన్, యాకూబ్, సల్మాన్, అజ్మత్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## సగర భగీరథ మహర్షి జయంతిని విజయవంతం చేయాలి



**వీణవంక,ఏప్రిల్ 21,(ప్రజాజ్యోతి ):**సగర భగీరథ మహర్షి జయంతిని ఘనంగా, విజయవంతంగా నిర్వహించాలని వీణవంక వాస్తవ్యుడు సగర సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర కోరారు. ఈ మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో కలెక్టర్ చిత్రామిశ్రాను కలిసి వినతిపత్రం సమర్పించారు. అలాగే జిల్లాలోని అన్ని గ్రామాల్లో వాల్‌పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు.కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జరిగే కార్యక్రమానికి సగర బంధువులతో పాటు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి అనిల్ ప్రకాష్ కిరణ్, సగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టరాజు సగర, జిల్లా కోశాధికారి కాటిపెల్లి కుమారస్వామి సగర, జిల్లా, రాష్ట్ర నాయకులు, గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు, సగర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మక్కల రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది..

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి;**పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో మక్కల కొనుగోలు కేంద్రంతో పాటు సింగిల్ విండో సెంటర్ ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్, స్థానిక అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉందని రైతులెవరు నష్టపోవద్దని సంకల్పంతో కొనుగోలు చేపడుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. వేసంగి పంటను కొనుగోలు చేసి బాయిల్డ్ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కలిసి ఢిల్లీకి వెళ్లి సంబంధిత కేంద్ర మంత్రికి విన్నవించడం జరిగింది అన్నారు. రైస్ మిల్లులను అప్రమత్తం చేస్తున్నామన్నారు. మక్కలు వరి పండించిన రైతులెవరు అధైర్య పడవద్దని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని కటింగ్ పేరుతో నిలుపు దోపిడి చేశారని 15 కిలోల నుండి 20 కిలోల వరకు కట్ చేసిన సందర్భాలు ఉన్నాయని అలాంటివి ఏవి లేకుండా నేడు ఐదు పసళ్ళు గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేశామని తెలిపారు. రైతులు ప్రభుత్వం సూచించిన విధంగా వరి ధాన్యానికి 15% తేమ శాతం, మొక్కలకు 14% మ్యాచర్ వచ్చేలా చూడాలని కోరారు. సంబంధిత జిల్లా కలెక్టర్ వ్యవసాయ సింగల్ విండో తదితర అధికారులు అందుబాటులో ఉన్నారని రైతులు ఎవరు ధైర్యపడవద్దని రైతులకు వడగళ్ల వానలు వచ్చిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని సంచులు కవర్లు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. అలాగే రైతుల వివిధ రకాల ధాన్యానికి సంబంధిత రేట్లను సూచించే పట్టికలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దాసరి వేణు, డీసీఓ శ్రీమాల, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, కూర మల్ల రెడ్డి,మున్సిపల్ చైర్మన్,నూగిల్ మల్లయ్య, DMO ప్రవీణ్,మార్కెట్ డైరెక్టర్లు, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల నుంచి మేడ్చల్ వరకు తెలంగాణ జాగృతి యువత పాదయాత్ర ప్రారంభం*



**తంగళ్ళపల్లి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి తెలంగాణ జాగృతి యువ నాయకుడు పూసల వినయ్ ఆధ్వర్యంలో సిరిసిల్ల నుంచి మేడ్చల్ జిల్లా వరకు దాదాపు 150 మందితో పాదయాత్ర ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి వర్ధ సతీష్ కుమార్ మాట్లాడుతూ,తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత 20 సంవత్సరాల క్రితం సంస్థను స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ యువతకు, మహిళలకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించారని తెలిపారు.ఇటీవలి కాలంలో రాజకీయ కారణాలతో ఆమెను ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఇరికించి జైలుకు పంపించారని, తరువాత బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినప్పటికీ ఆమె వెనుకడుగు వేయలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం కవిత రాష్ట్రవ్యాప్తంగా "జనంబాట" కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తున్నారని, ప్రజల నుంచి వచ్చిన భారీ స్పందనతో కొత్త రాజకీయ పార్టీ స్థాపనకు సిద్ధమయ్యారని తెలిపారు.

తెలంగాణలో ప్రాంతీయ పార్టీ అవసరం ఉందని భావిస్తున్న ప్రజల కోరిక మేరకు తెలంగాణ జాగృతి పార్టీ ఏర్పాటుకు ముందుకు వస్తున్న నేపథ్యంలో కవిత నాయకత్వం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఈ పాదయాత్ర చేపట్టినట్లు చెప్పారు.

ఈ పాదయాత్రలో తెలంగాణ జాగృతి నాయకులు కదిరే భాస్కర్ గౌడ్, మంద అనిల్,నూనె మల్లేష్ యాదవ్, తుమ్మల దిలీప్,తోట కనకయ్య,సలేంద్ర నవీన్,ఎడ్ల రమేష్, చెరుకుపల్లి శైలజ,కలికోట దేవేంద్ర,చెరుకుపల్లి రాకేష్,బుల్గమ్ సంధ్య,యామన్నగారి పాపారావు,కుసుమ విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## ఇటుక బట్టీని సందర్శించిన జూనియర్ సివిల్ జడ్జి గణేష్

**సుల్తానాబాద్, ఏప్రిల్ 21: (ప్రజా జ్యోతి)** కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన బాలిక కుటుంబాన్ని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ మంగళవారం పరామర్శించారు. బాధిత కుటుంబం పనిచేస్తున్న ఇటుక బట్టీని స్వయంగా సందర్శించి, ఘటనకు సంబంధించిన వివరాలను బాలిక తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు.బాధిత కుటుంబానికి న్యాయసేవాధికార సంస్థ ద్వారా అవసరమైన సహాయం అందజేస్తామని జడ్జి గణేష్ తెలిపారు. ఘటనపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి జిల్లా జడ్జికి పంపిస్తామని చెప్పారు.జడ్జి వెంట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, ఏజీపీ దూడం ఆంజనేయులు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



## వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం,

**శంకరపట్నం, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లాశంకరపట్నం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో వరి కొనుగోలు కేంద్రాన్ని కేశవపట్నం సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, డైరెక్టర్ తనుగుల ప్రభాకర్, మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ పాల్గొని కేంద్రాన్ని వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..నలుగురు ఐదుగురురై కలిసి రైతులు క్లస్టర్ గా ఏర్పడితే వారి ధాన్యం దగ్గరికి వచ్చి కొనుగోలు చేస్తారని సర్పంచ్ పేర్కొన్నారు

## జేఈఈ మెయిన్స్ లోబరిగెల గూడెంలో విరిసిన విద్య కుసుమం ఇరిగి సాయి చాందిని



**గంభీరావుపేట ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన తిరిగి సాయి చాందిని విడుదలైనటువంటి ఫలితాల్లో జేఈఈ మెయిన్స్ లో 27263 ర్యాంకు సాధించి గర్వకారణంగా నిలిచిందని అభినందించారు. ఇరిగి పరశురాములు ఉమా గార్ల కూతురు సాయి చాందిని బరియలగూడెంలో రాచర్ల జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన వారి తల్లిదండ్రులు ఆమెను ఈ పరీక్ష ఫలితాల్లో మెరుగైన ర్యాంకును సాధించి పెట్టడం చాలా గర్వకారణంగా ఉందని వారు తెలిపారు. మంగళవారం ఫలితాలు విడుదలైన సందర్భంగా మండలం దళిత సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థిని కి ఘన సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోర రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూడెల్లి ప్రవీణ్ కుమార్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు బరుకుటం తిరుపతి మండల ప్రధాన కార్యదర్శి నరేష్ వర్మ, మాదిగ దండోరా మండల అధ్యక్షుడు గ్యార శంకర్ గారు, అంగూరు శ్రీనివాస్, దేవేందర్,అంబేద్కర్ సంఘ ప్రధాన కార్యదర్శి మిద్దెల శ్రీనివాస్, నాయకులు బండమీది తిరుపతి, ఎర్రోళ్ల బాలరాజు, శని గారు శ్యామ్, అంగూరు శేఖర్ మరియు మహిళలు పాల్గొని విద్యార్థినికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండలంలోని ప్యాక్స్ ఆధ్వర్యంలో మండేపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పూర్తి స్థాయిలో చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వేముల స్వరూప తిరుపతిరెడ్డి,వైస్ చైర్మన్ నేరళ్ల నరసింగం గౌడ్,సర్పంచ్ గాధగోని సాగర్,ఉపసర్పంచ్ యాస సందీప్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్,ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, మహిళా మండలాధ్యక్షురాలు ధర్మరెడ్డి హారిక రెడ్డి,ఏ ఎంసీ డైరెక్టర్ పొన్నం పర్శరాములు,బాలు, మాజీ ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్,కొత్త రవి,గ్రామ శాఖ అధ్యక్షులు అసాని మహిపాల్ రెడ్డి,వార్డ్ సభ్యులు అమరగొండ ప్రభుదాస్, కొమ్మెట మల్లేశం,గ్రామస్తులు, రైతులు రాగిపెల్లి ప్రతాప్ రెడ్డి, అసాని దుర్గరెడ్డి,మూర్తి మహిపాల్ రెడ్డి,సురేందర్ రెడ్డి,శ్రీనివాస్,రైతులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు ప్రధాని మోడీ పెద్దపీట



**కోనరావుపేట, ఏప్రిల్ .21(ప్రజా జ్యోతి)** మహిళా సాధికారత కోసం బీజేపీ ప్రభుత్వం లోక్ సభలో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్షాలు కాంగ్రెస్ ,డిఎంకె పార్టీలు స్వార్థపూరిత రాజకీయాలతో వ్యతిరేకించడం సిగ్గుచేటు అన్నారు. మంగళవారం కోనరావుపేట మండల కేంద్రంలో బిజెపి నాయకులు తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లోక్సభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ల అమలుకు తీసుకువచ్చిన డిలిమిటేషన్ 131 వ రాజ్యాంగ సవరణ బిల్లు విపక్షాల స్వార్థంతో వీగిపోయింది అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించి కాంగ్రెస్, డిఎంకే ,సమాజ్వాది పార్టీలు మహిళలకు ద్రోహం చేశాయన్నారు. దీంతో మహిళలపై విపక్ష పార్టీలకు ఉన్న వ్యతిరేకత మరోసారి బహిర్గతమైన అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రతిపక్ష పార్టీలు ప్రదర్శించిన తీరు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని దీని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. డెలిమిటేషన్ ప్రక్రియ ద్వారా ఏ రాష్ట్రానికి నష్టం జరగదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టమైన హామీ ఇచ్చారు. ముఖ్యంగా దక్షిణ భారత రాష్ట్రాలు ప్రాతినిధ్యం తగ్గకపోగా మరింత పెరుగుతుందని అన్నారు." ఒక వ్యక్తి ఒక ఓటు ఒక విలువ" అనే రాజ్యాంగ సూత్రాన్ని అమలు చేయడమే ఈ బిల్లు లక్ష్యం అన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలు సమాజ్వాది పార్టీ వంటి పార్టీల కోటాలో మతపరమైన రిజర్వేషన్ల వంటి రాజ్యాంగ అభివృద్ధి చేస్తూ కాలయాపన చేయాలని చూస్తున్నాయన్నారు. భారతీయ జనతా పార్టీ మహిళా సాధికారతకు ప్రజాస్వామ్య బలోపేతానికి నిరంతరం కట్టుబడి ఉంటుందన్నారు. మహిళలకు వారి హక్కులు దక్కే వరకు మహిళా వ్యతిరేక శక్తులపై పోరాటం కొనసాగిస్తామని అన్నారు. రాబోయే కాలంలో భారత నారీశక్తి తమ ఓటుతో ఈ అహంకార పార్టీలకు మహిళాలోకం తగిన బుద్ధి చెబుతాయన్నారు. అనంతరం మండల కేంద్రంలో జరుగుతున్న రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రామచంద్రం, మండల ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్, జింక వెంకటి, వెలిశాల రవీందర్, తీగల రవీందర్, జయశ్రీ జితేందర్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్ గ్రామంలో పాక్స్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తంగళ్ళపల్లి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** :తంగళ్ళపల్లి మండలం ఇందిరానగర్ గ్రామంలోని వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొని మాట్లాడారు రైతులు పండించిన ప్రతి గింజకు మద్దతు ధరకు కొనుగోలు చేస్తాము అలాగే చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాము రైతులు దిగులు చెందవదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవేంద్రవెంకన్న,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగేల రాజు,ఎడ్ల తిరుపతి,చిలకలపేల్లి భాను,నాగరాజు,శిరీష,గడ్డమీది శ్రీనివాస్,రమేష్,నరేష్,భారత్,సంతోష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.